క్లుప్తంగా

ఉపాధి కూలీలకు సన్మానం



కుల్కచర్ల: ఉపాధి కూలీలను సన్మానిస్తున్న కార్యదర్శి సుమలత తదితరులు

కుల్కచర్ల: జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 100రోజులు పనిదినాలను పూర్తిచేసుకున్న కూలీలను పంచాయతీ కార్యదర్శి సుమలత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, మోర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి: గ్రామాలలో చేపడుతున్న నర్సరీలలో ఉపాధికూలీలు 100 రోజుల పనిదినాలను పూర్తి చేసుకోవడం అభినంద నీయమని ఎంపీడీఓ రాజ్‌మల్లయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల నర్సరీలలో ఇతరత్ర పనుల్లో 100 రోజులు పూర్తి చేసుకున్న 11 మంది ఉపాధికూలీలను మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మితో కలిసి ఎంపీడీఓ రాజ్‌మల్లయ్య సన్మానించారు.

తప్పులు లేకుండా నమోదు చేయాలి



సర్వే వివరాల నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

దౌల్తాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని సందర్శించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయన్న, ఎన్యుమరేటర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

యాలాల: మండల కేంద్రానికి చెందిన రాములమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాములమ్మ కుటుంబాన్ని పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, నాగయ్య, చందు, మారుతీ, అశోక్ నాయి, శేఖర్, సులేమాన్, లాలు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో అలసత్వం వద్దు

ఎంపీడీఓ వెంకన్నగౌడ్



నర్సరీలో పనులు ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట: మొక్కల పెంపకంలో అలసత్వం వహించొద్దని ఎంపీడీఓ వెంకన్నగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగడిమైలారం, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో మొక్కలు పెంపకానికి నర్సరీలు ప్రారంభించారు. రేగడిమైలారం 8వేల మొక్కల పెంపకానికి పనులు ప్రారంభించారు. చౌదర్‌పల్లిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నర్సరీల్లో పనిచేసే కూలీలకు ఎప్పటికప్పుడు కూలి చెల్లించాలన్నారు. నర్సరీల నిర్వహణలో పర్యవేక్షణ చేయాలని ఈజీఎస్ క్షేత్రసహాయకులకు సూచించారు. పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు నాయుడు, డైరెక్టర్ మల్లేశ్, రాంచంద్రారెడ్డి, చంద్రప్ప, గుండప్ప, పాల్గొన్నారు.

దోమ: గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీలో అన్ని రకాల మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి మీన తెలిపారు. మంగళవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో నర్సరీలో మొక్కలను పెంచేందుకు ఉపాధిహామీ కూలీలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.



తాండూరు టౌన్: బీఎస్పీ కార్యాలయంలో..



కొడంగల్ రూరల్: మాట్లాడుతున్న అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్‌బాబు



పూడూరు: విద్యార్థులతో 2కే రన్ నిర్వహిస్తున్న తహసీల్దార్ భరత్‌గౌడ్, అధికారులు తదితరులు

భావితరాలకు దిక్సూచి

ఆయా మండలాల్లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ యువజన సంఘం, రాజకీయ నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలు, పేదలకు ఈ రాజ్యాంగం రక్షణలా నిలిచి దిక్సూచిలా పనిచేస్తుందన్నారు.



మర్పల్లి: బీజేపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో..



అనంతగిరి: పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు



దోమ: ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మహేశ్‌బాబు

ఇచ్చిన హామీలు అమలు చేస్తాం



మోమిన్‌పేట: ఇంకుడు గుంత నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మహేందర్‌రెడ్డి తదితరులు



బొంరాస్‌పేట: తుంకిమెట్లలో పనులు ప్రారంభం

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

మోమిన్‌పేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందనిమర్పల్లి మార్కెటు కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రజాపాలనలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను మండల అధ్యక్షుడు శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ. 2లక్షల రుణమాఫీని దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సదానందం, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ యాదగిరి, నాయకులు మహంత్‌స్వామి, ఎరాజ్, ఎజాస్, సుభాష్‌గౌడ్, సంగమేశ్వర్‌గౌడ్, సుభాష్ బాగ్దాద్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేటలో..

బొంరాస్‌పేట: వృథా నీటిని పొదుపు చేసుకునేందుకు ఇంకుడుగుంతలు ఎంతో ఉపయోగమని కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనీఫ్ అన్నారు. తుంకిమెట్లలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద సామూహిక ఇంకుడు గుంత పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్, నాయకులు బాలరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

బంట్వారం: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బంట్వారం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల జాతర అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు బొప్పునారంలో ఉపాధి కూలీలు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, ఏపీఓ సుధాకర్, ఏపీఎం దేవయ్య, ఈసీ శ్రీనివాస్ ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెనూ పాటించాల్సిందే



మోమిన్‌పేట: సహపంక్తి భోజనం చేస్తున్న సదానందం తదితరులు

మండల ప్రత్యేకాధికారి సదానందం

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాల్సిందేనని మండల ప్రత్యేకాధికారి సదానందం పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ, మేకవనంపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బియ్యంలో పురుగులు ఉన్నట్లయితే వెంటనే తిరిగి వాపస్ పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఈఓ మల్లేశం, ఎంపీఓ యాదగిరి, ప్రధానోపాధ్యాయులు గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి: మధ్యాహ్న భోజనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎంపీడీఓ రాజ్‌మల్లయ్య

మర్పల్లిలో..

మర్పల్లి: మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం వడ్డించాలని మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి మర్పల్లి కస్తూర్బా బాలికల వసతి గృహం ప్రత్యేకాధికారి సునీత ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను ఎంపీడీఓ రాజ్ మల్లయ్య, ఎంఈఓ అంజిలయ్యతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్ మల్లయ్య, ఎంఈఓ విద్యాసాగర్, ఈఓపీఆర్‌డీ సుశీల్‌కుమార్, ఏపీఓ అంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



కుల్కచర్ల: 2కే రన్‌లో ఇంచార్జి తహసీల్దార్ వెంకటేశ్ చారి తదితరులు

ఓటరు జాబితా విడుదల చేసిన అధికారులు

మోమిన్‌పేట: ఓటర్ల తుదిజాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ఓటరుగా నూతనంగా నమోదు చేసుకొన్న వారి పేర్లను ఆయా గ్రామ పంచాయతీల వార్డుల్లో ఉంచామన్నారు. ఈ జాబితాలో ఏమైన సందేహాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో ఎవరైన అర్హులు ఉంటే మీ సేవా కేంద్రాల్లో నమోదు చేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సదానందం, ఎంపీఓ యాదగిరి, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంఐఎం పార్టీల నాయకులు శంకర్, విష్ణువర్ధన్‌రెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని ఎంపీడీఓ పుష్పలీల పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలో అభ్యంతరాలను తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మార్పులు, చేర్పులతో పాటు కొత్త వారికి ఓటరు జాబితాలో చేరేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీల నాయకులు అక్బర్‌బాబా, యాదగిరి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ పోలింగ్

మండలంలోని పగిడియాల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పంచాయతీ మాక్ పోలింగ్ నిర్వహణ ఆకట్టుకుంది. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పల్లె రవి ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియను విద్యార్థులు నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యుల పోటీ, ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల కేంద్రం, బ్యాలెట్ పేపరు, రిటర్నింగ్ అధికారి, పోలింగ్ అధికారి, ఏజెంట్లు తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడారు. అనంతరం మాక్ పోలింగ్‌లో సర్పంచ్‌గా గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ గిరి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

అవగాహన రన్

కుల్కచర్ల: ఓటుహక్కుపై ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలని చౌడాపూర్ ఇంచార్జి తహసీల్దార్ వెంకటేశ్ చారి పేర్కొన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా చౌడాపూర్‌లో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం వంటిదన్నారు.

మర్పల్లిలో..

మర్పల్లి: ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే బూత్ లెవల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ రాజ్ మల్లయ్య రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీ నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారు లేదా ఏవైన మార్పులు చేర్పులు చేసుకున్న వారి లిస్టు విడుదల చేశామన్నారు. ఏమైన అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి లేదా బూత్ లెవల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

మోడల్‌స్కూల్లో మాక్ పోలింగ్

పెద్దేముల్: గోట్లపల్లి గ్రామ శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు హక్కు, ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు.

దోమ: ఓటు వజ్రాయుధంలాంటిదని తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీఓ మహేశ్‌బాబు సూచించారు. మంగళవారం దోమ మండల కేంద్రంలో ఓటరు దినోత్సవంలో భాగంగా విద్యార్థులతో 2కే రన్ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.



మోమిన్‌పేట: మాట్లాడుతున్న విజయలక్ష్మి



దోమ: అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీఓ మహేశ్‌బాబు



బంట్వారం: కోట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మాక్ పోలింగ్



యాలాల: మాట్లాడుతున్న ఎంపీడీఓ పుష్పలీల



యాలాల: ఎన్నికల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న విద్యార్థులు



పెద్దేముల్: గోట్లపల్లి మోడల్ స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థులు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని రంగంపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, 19 పశువుల షెడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని విధాల ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ, ప్రధాన కార్యదర్శి హన్మంతుముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

బదిలీలు సర్వసాధారణం

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పరిగి ఎంఈఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన హరిశ్చందర్‌కు, పలువురు హెచ్ఎంలకు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంచి పనులు చేసేవారికి సమాజంలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

బొంరాస్‌పేట: మండల పరిధిలోని మహంతీపూర్ యూపీఎస్‌లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నిత్యం పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల హెచ్ఎం రాఘవేందర్, సీఆర్పీ సోమ్లా పర్యవేక్షించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.



ఉపాధ్యాయులైన విద్యార్థులు

సంక్షిప్త వార్తలు

◆ **ఎస్ఐ గిరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు**

యాలాల: ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గిరిని మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య ముదిరాజ్, దేవనూరు ఖాసీం తదితరులు ఎస్ఐకి పూలమాల వేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గిరి మాట్లాడారు. పరమేశ్, బి. వెంకటేశ్, వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ**

కొడంగల్ రూరల్: విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఎంపీడీఓ ఉషశ్రీ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని వంట ఏజెన్సీ మహిళలకు సూచించారు.

◆ **కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర**

బొంరాస్‌పేట: కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని తుంకిమెట్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. తేమ పరిశీలన, తూకం, గన్నీ బ్యాగుల కొరత వంటి సమస్యలున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తేమ శాతాన్ని తగిన విధంగా సరిచూసుకొని ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలన్నారు. డీసీఎంఎస్ కేంద్ర ఇంచార్జ్ పుష్పలత, హరిత తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సహాయం**

కుల్కచర్ల: నిరుపేదలకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని కుల్కచర్ల జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం వీరాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి స్థానిక నేతలతో బాధిత కుటుంబీకులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, నర్సింలు, చంద్రకాంత్ రెడ్డి, హన్మయ్య, బాలకృష్ణయ్య, నర్సింలు, లక్ష్మయ్య, రమేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సమస్యలు పరిష్కరించాలని వినతి**

ధారూరు: ఆన్‌లైన్‌లో పట్టాదారు పేరు ఉండటంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, పత్తి పంటల ఉత్పత్తుల విక్రయాల్లో కౌలు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ధారూరు రైతు సంఘం నాయకులు మంగళవారం మండల వ్యవసాయ అధికారి సూర్యప్రకాశ్ దృష్టికి తీసుకవచ్చారు. మండల నూతన ఏఓగా బాధ్యతలు చేపట్టిన ఆయనను రైతువేదికలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పట్టాదారు ప్రమేయం లేకుండా పంట విక్రయ డబ్బులు కౌలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

◆ **రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి**

బంట్వారం: పాఠశాల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంఈఓ చంద్రప్ప అన్నారు. మంగళవారం ఆయన కోట్‌పల్లి మానవ వనరుల కేంద్రంలో హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్ఎల్ఎన్, నేషనల్ అచీవ్‌మెంట్, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై హెచ్ఎంలకు క్షుణ్ణంగా వివరించారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య

కొడంగల్ రూరల్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కడా కార్యాలయం ఎదుట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడారు. ఆశా వర్కర్లకు రూ. 26వేల కనీస వేతనం ఇవ్వాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అందించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ నినాదాలు చేశారు. పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. అనంతరం కడా కార్యాలయ సిబ్బందికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు పద్మావతి, సంఘం సభ్యులు సుజాత, రేణుక, యాదమ్మ, ఈశ్వరయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్, సుమిత్ర, సద్దాం హుస్సేన్, మొగులమ్మ, రాథోడ్, వెంకటప్ప, సేవ్యానాయక్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కడా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు